ChimataMusic.com

# ఎంతో.. రసికుడు దేవుడు..

**చిత్రం: రాజా రమేష్ (1977)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ??**

**సంగీతం: K V మహాదేవన్**

---

**పల్లవి:**

ఎంతో.. రసికుడు దేవుడు..
ఎన్ని పువ్వులెన్ని రంగులెన్ని సొగసులిచ్చాడు..
అన్నిటిలో నిన్నే చూడమన్నాడు..

ఎంతో.. రసికుడు దేవుడు..
ఎన్ని పువ్వులెన్ని రంగులెన్ని సొగసులిచ్చాడు..
అన్నిటిలో నిన్నే చూడమన్నాడు..

ఎంతో.. రసికుడు దేవుడు..

**చరణం 1:**

పువ్వులన్ని ఏరి.. నీ బొమ్మ చేసినాడు..
రంగులన్ని రంగరించి పూత పూసినాడు..

పువ్వులన్ని ఏరి.. నీ బొమ్మ చేసినాడు..
రంగులన్ని రంగరించి పూత పూసినాడు..

ఆ ఘుమఘుమలు కుమ్మరించి శ్వాస నింపినాడు..
నీ శ్వాస నింపినాడూ..
నీ పెదవులలో పూదేనియ పొదిగి తీర్చినాడూ..

ఎంతో.. రసికుడు దేవుడు..

<u>చరణం 2:</u>
నల్లని కురులలోకి మల్లెపూలు సొగసు..
పసిడి రంగు ప్రియురాలికి గులాబీలు మెరుగు..
నల్లని కురులలోకి మల్లెపూలు సొగసు..
పసిడి రంగు ప్రియురాలికి గులాబీలు మెరుగు..

ముద్దులొలుకు మోముకు.. ముద్దబంతి పొందికా..
మొత్తంగా ఏ పువ్వు.. నీకు సాటి రాదుగా..

ఎంతో.. రసికుడు దేవుడు..
ఎన్ని పువ్వులెన్నిరంగులెన్ని సొగసులిచ్చాడు..
అన్నిటిలో నిన్నే చూడమన్నాడు..

ఎంతో.. రసికుడు దేవుడు..